# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

బుధవారం | 13 | మార్చి | 2024 పేజీలు: 7




రంజాన్ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద.. చౌరస్తా కేఫ్ వారు ఏర్పాటుచేసిన హరీష్, హలీం సెంటర్ను ప్రారంభించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్), మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్లు జానీ భాయ్, నవాబ్, అమృతం సత్యం తదితరులు....

## గ్రామీణ ప్రాంతాలలో...

# అక్రమ వెంచర్లు



గ్రామీణ ప్రాంతాలలో...
అక్రమ వెంచర్లు
వ్యవసాయ భూముల్లో ప్లాట్లు
అనుమతులు లేకుండా
అభివృద్ధి పనులు
ఫామ్ ల్యాండ్ పేరుతో
కొనసాగుతున్న దందా

చౌటుప్పల్ మార్చి12 ( ప్రజాజ్యోతి )

అనుమతుల్లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తూ రియల్టర్లు అమాయకులను మోసం చేస్తున్నారు. వెంచర్‌కు డీటీసీపీ, రెరా అనుమతులున్నాయంటూ, తక్కువ రేటు అంటూ అందమైన కరపత్రాలు ముద్రించి అరచేతిలో స్వర్గాన్ని చూపుతూ కొనుగోలు దారులకు ప్లాట్లు అంటగడుతు న్నారు. చౌటుప్పల్ మండల పరిధిలో పదుల సంఖ్యలో అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయి. ప్లాట్లు కొన్న



## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ మార్చి 12(ప్రజాజ్యోతి): ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలో ఇంటర్ పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పలు పరీక్ష కేంద్రాలకు వెళ్లి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రానికి వెళ్లి ఆ కేంద్రానికి కేటాయించిన విద్యార్థులు, హాజరైన గైర్హాజరైన విద్యార్థులు, తదితర విషయాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మున్వర్ అమీనా తో అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ పరీక్ష కేంద్రానికి మొత్తం 363 మంది అభ్యర్థులను కేటాయించగా, మంగళవారం నాటి పరీక్షకు 11 మంది గైర్హాజరయ్యారని, 352 మంది పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటిండెంట్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ 305 మంది విద్యార్థులకు గాను, 9 మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షలు సవ్యంగా నడుస్తుండడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తక్కిన పరీక్షలను సైతం ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, నిర్వాహకులను ఆదేశించారు. స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, డిపార్ట్మెంటల్ అధికారులు ఎం. ఏ. ఖలీమ్, సాజీద్ మున్వర్, తదితరులు ఉన్నారు.

## ఎండిన పంటలు

# రైతుకు తప్పని కన్నీరు

ఎండిన పంటలను
అంచనా వేసి ఎకరాకు 30
వేల పరిహారం ఇవ్వాలి
సిపిఎం రాష్ట్ర కమిటీ
సభ్యులు కొండమడుగు
నర్సింహ్మ డిమాండ్



# మాధకద్రవ్యాల వినియోగం ప్రాణాంతకరం

యువత చెడు మార్గం వైపు
వెళ్లకుండా తగిన చర్యలు
యువత వాటిని మానేస్తే
జీవితం ఆనందదాయకం
ఎస్సై జి అజయ్ కుమార్





# ముస్లింలకు రంజాన్ శభాకాంక్షలు తెలిపి.. మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్

మిర్యాలగూడ,మార్చి 12, ( ప్రజా జ్యోతి ): పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని ముస్లిం లకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్) శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తెల్లారుజామున పట్టణంలోని సీతారాంపురం లో గల మస్జిద్ – ఎ –అరాఫత్ (చిన్న మస్జిద్)కు చేరుకున్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ఫజర్ నమాజ్ ప్రార్ధనలను ముస్లింలతో కలిసి చేశారు. ఆధ్యాత్మిక చింతనతో చేసేకఠిన ఉపవాస దీక్షలు అల్లా కృపతో విజయవంతం కావాలని కోరారు. ఈ సందర్భం గా కౌన్సిలర్ జానీ కాంగ్రెస్ నాయకుడు మోయిజ్, కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు,మస్జిద్ కమిటీ అధ్యక్షులు హాఫీజ్ యుద్దిన్ పాష,



కార్యదర్శి మహబూబ్ అలీ (బాబా) హజ్ సోసైటీ మిర్యాలగూడ డివి జన్ జనరల్ సెక్రెటరీ ఎండి ఆర్షద్ ఖాన్,ఖలీల్ ధాబా యజమాని ఎండి ముర్తుజా తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద ముఫ్తి ఇమ్రాన్, అబ్దుల్ అలాం, రిటైర్డ్ ఎస్సై గౌస్, కుర్బాన్ అలీ, సమద్, అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో... అక్రమ వెంచర్లు




**మొదటి పేజీ తరువాయి...**

సామాన్యులు రూ.లక్షల్లో నష్టపోతున్నారు. అధికారుల కళ్ల ముందే అక్రమాలు జరుగుతున్నా వారు పట్టించుకోవడం లేదు. ఫామ్ ల్యాండ్ పేరిట సాగు భూముల్లో గుంట నుంచి ఐదు గుంటల చొప్పున ఒక యూనిట్ చేసి వ్యాపారం చేస్తున్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు వేగంగా విస్తరిస్తోంది. ప్రధానంగా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఖాళీ జాగా కనిపిస్తే చాలు రియల్ వ్యాపారులు అక్కడ వాలి పోయి ప్లాట్లుగా మార్చేస్తూ అమ్మేసుకుంటున్నారు. చౌటుప్పల్ మండలాల్లో విచ్చలవిడిగా అక్రమంగా వెంచర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇన్నాళ్లూ వెంచర్లలో హద్దురాళు గా బండరాళ్లను ఏర్పాటు చేసి ప్లాట్లను అమ్ముకోవడం చూశాం. కానీ ఇక్కడ హద్దురాళ్లుగా మొక్కలు నాటి మరీ వ్యవసాయ భూమిగా చూపుతూ ప్లాట్లను విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్మును ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో వెంచర్లను ఏర్పాటు చేస్తే 10 శాతం భూమిని గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు 33 ఫీట్ల రోడ్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అలాంటి నిబంధనలేమీ పట్టించుకున్నట్లు కనిపించడం లేదు.ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం విమర్శలకు తావిస్తోంది.

**గుంటల్లో రిజిస్ట్రేషన్....**

ప్రభుత్వ నిబంధనలు తమ అక్రమదందాకు అడ్డురాకూడదనే ఉద్దేశంతో ప్లాట్లను గుంటల్లో రిజిస్ట్రేషన్ చేస్తూ రియల్ వ్యాపారులు తప్పించుకుంటున్నారు. అసలు నిబంధనల ప్రకారం అనుమతి పొందిన లే అవుట్‌తో రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. కానీ దేవలమ్మ నాగారం, గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ కు కూతవేటు దూరంలోనే ఏర్పాటు చేసిన వెంచర్‌లో ఎలాంటి అనుమతులు రోడ్లు, డ్రైనేజీ లేకుండానే గుంటల లెక్కన వ్యవసాయ భూమిగా చూపుతూ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేస్తూ అమ్మేసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. కొందరు అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని అడ్డగోలుగా ప్లాట్లను అమ్మేస్తున్నారు.

**ఇవి నిబంధనలు:**

వ్యవసాయ భూమికి నాన్ అగ్రికల్చర్ గా మార్చడానికి రూ.1.15లక్షల చొప్పున ప్రభుత్వనికి చెలించి పర్మిషన్ తీసుకోవలసి వస్తుంది.వెంచర్ లో 10శాతం భూమిని పార్క్ కోసం కేటాయించాలి.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ స్థంబాలు,తాగు నీరు పసతులు కల్పించాలి. నిబంధనలను తుంగలో తొక్కుతూ రియటర్లు వ్యవసాయ భూమిని తీసుకొని రోడ్లు ఏర్పాటు చేసి,హద్దురాళ్లు నాటి గజాలు ,గుంటల లెక్కన అమ్ముతు సొమ్ము చేసుకుంటున్నారు.

# మాధకద్రవ్యాల వినియోగం ప్రాణాంతకరం

**యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా తగిన చర్యలు....**

**యువత వాటిని మానేస్తే జీవితం ఆనంద దాయకం:**

**ఎస్సై జి అజయ్ కుమార్**

నడిగూడెం మార్చి 12 (ప్రజాజ్యోతి) : మాదకద్రవ్యాల వినియోగం ప్రాణాంతర కరమని యువత వాటికి దూరంగా చెడు మార్గం వైపు వెళ్లకుండా ఉండాలని ఎస్సై జి అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యువతకు డ్రగ్స్



గంజాయి నిర్మూలన పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...మన జిల్లా గంజాయి పండించే పరిస్థితి లేదు అయినప్పటికీ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలి. కాబట్టి డ్రగ్స్ గంజాయి నిర్మూలన మన అందరి బాధ్యత అని తెలిపారు. సుమారుగా 30 మంది యువత కు గంజా వినియోగం వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు.యువత డ్రగ్స్ కు బానిస అయితే మంచి భవిష్యత్తును కోల్పోతారని తెలిపారు.అనంతరం డ్రగ్స్ నిర్మూలన పైన ప్రచురించిన కర పత్రాలను యువతకు పంపిణీ చేశారు.గంజాయి రవాణా వినియోగం గురించి తెలిసిన పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని యువతను కోరారు. ఏఎస్సై జగన్నాథం, పోలీస్ సిబ్బంది వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలు.. రైతుకు తప్పని కన్నీరు

**ఎండిన పంటలను అంచనా వేసి ఎకరాకు 30 వేల పరిహారం ఇవ్వాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**



భూదాన్ పోచంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి): ఎండిన పంటలు అంచనా వేసి ప్రభుత్వం ఎకరాకు ముప్పై వేల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాలలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిపోయిన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తహశీల్దార్కు మెమోరండం అందజేశారు. నర్సింహ్మ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగుచేసిన పంట పొలాలు తమ కళ్ళముందే చేతికొచ్చే సమయంలో ఎండిపోతుంటే పొలాలను చూసి రైతులు ఆందోళనకు,ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. దోతిగూడెం, అంతమ్మగూడెం, జుబ్లక్ పల్లి గ్రామాలకు సంబంధించిన 80 మందికి పైగా రైతులది 300 పైగా ఎకరాలు వరిసాగు మొత్తం కూడా నీరు లేక ఎండిపోయాయని ఒక్కొక్క రైతు ఎకరానికి 30 నుండి 40 వేల రూపాయల వరకు ఖర్చు చేసరని పంట ఎండిపోవడంతో పెట్టిన పెట్టుబడి ఏ విధంగా తీర్చాల్నో అర్థంగాని పరిస్థితులలో రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. భూగర్భ జలాలు అడుగంటి బోరు బావులు మొత్తం కూడా ఎండిపోయాయని నీళ్లు తగ్గాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గ్రామాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక వెంటనే పంపాలని, పంట నష్టపరిహారం పై ప్రభుత్వము తక్షణమే ప్రకటన చేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మదు, గూడూరు బుచ్చిరెడ్డి, దోతిగూడెం సిపిఎం శాఖ కార్యదర్శి ముద్దం సత్తయ్య, రైతులు గుర్రం రామచంద్రారెడ్డి, ముత్తం సత్తయ్య గజ్జి లింగస్వామి, గజ్జి రాజు, ముద్దం మల్లయ్య, ముద్ద జంగయ్య, ముద్దం బాలయ్య,సామల నర్సిరెడ్డి, దుర్గం వీర మల్లేశ, దుర్గం కృష్ణ, కర్రోళ్ల మల్లేశ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ కనుమరుగు

**బిఆర్ఎస్ఎల్పి కాంగ్రెస్ లో విలీనం తప్పదు..**
**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడుతారు..**
**టిటిడిపిని లేకుండా చేయాలన్న కేసీఆర్ కు పాపం తగిలింది**
**ధరణి పేరుతో కెసిఆర్ ప్రభుత్వం భారీ భూ కుంభకోణాలు చేసింది**
**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ విమర్శ**



సంస్థాన్ నారాయణపురం: మార్చి 12, (ప్రజాజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. ఆ పార్టీ త్వరలోనే కనుమరుగు అవుతుందన్నారు. అధికారం కోల్పోయిన మూడు నెలలకే బిఆర్ఎస్ పార్టీ ఆగమాగం అవుతుందని ఆరోపించారు. అధికారం లేకపోవడంతో ఆ పార్టీ నాయకులు ఇప్పటికే కాంగ్రెస్, బిజెపి పార్టీలలో చేరిపోతున్నారని ఎద్దేవా చేశారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలిపోతుందంటూ పదేపదే విమర్శలు చేస్తున్న కేసీఆర్ కుటుంబం పై ఆ పార్టీ ఎమ్మెల్యేలే తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. నాడు తెలంగాణలో తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలనే టిడిఎల్పిని టిఆర్ఎస్ లో విలీనం చేశారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీకి అధికారం పోయి 20 ఏళ్లు గడుస్తున్నా నేటికీ చెక్కుచెదరని కార్యకర్తలు ఉన్నారని గుర్తు చేశారు. నాడు కెసిఆర్ చేసిన పాపమే నేడు ఆయన పార్టీకి చుట్టుకొందని హెచ్చరించారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో ధరణి పేరుతో భారీ భూ కుంభకోణాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. పార్ట్ బి నిషేధిత జాబితాలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన భూములను సైతం తన కుటుంబ సభ్యుడైన సంతోష్ రావుకు అనుచరులైన వినోద్ కుమార్ సోదరునికి, ఇతర పార్టీ నాయకులకు పట్టాలు చేశారని ఆరోపించారు. పేద ప్రజలకు మాత్రం నిషేధిత జాబితా అడ్డం వచ్చిందన్నారు. నాడు కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభుత్వాలు పేద ప్రజలకు ప్రభుత్వ, ఆసైన్మెంట్, అటవీ, భూదాన, భూములను పంపిణీ చేసిందని గుర్తు చేశారు. నాడు పంపిణీ చేసిన భూములను కేసీఆర్ ప్రభుత్వం ధరణి పేరుతో నూతన పాస్ పుస్తకాలు ఇవ్వకుండా భూములను లాక్కున్న దని ఆరోపించారు. పేద రైతులను అనేక ఇబ్బందులకు గురిచేసిన కెసిఆర్ ప్రభుత్వం ప్రజల శాపం తగిలి ఓడిపోయిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు ఏర్పుల సుదర్శన్, ఉపాధ్యక్షుడు ముత్యాల విజయకుమార్, మాజీ సర్పంచ్ శ్రీపతి రామ్ రెడ్డి, నాయకులు వలిగొండ మాధవ్, సామ రామిరెడ్డి, బొంగు జంగయ్య, ఏర్పుల వెంకటయ్య , పగిళ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా శక్తి సభకు బయలుదేరిన తుర్కపల్లి మండల మహిళలు

తుర్కపల్లి మండలం, మార్చి 12 (ప్రజాజ్యోతి ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళా శక్తి సమావేశానికి తుర్కపల్లి మండలం వాసాలమర్రి, మాదాపురం గ్రామాల నుండి 100 మంది మహిళా సంఘాల సభ్యులు మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా శక్తి సభలో వడ్డీ లేని రుణాలు, ఐదు లక్షల రూపాయల బీమా పథకాలు ప్రారంభిస్తున్నట్లు అందుకోసం సభకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డిఆర్డిఏ ఏపీఎం యాదగిరి, సీసీలు పరశురాం, బాల నరసింహ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నల్గొండ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జుకురీ రమేష్

నల్లగొండ మార్చి 12(ప్రజాజ్యోతి): రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖమాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి మేరకు నల్గొండ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా జుకురీ రమేష్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాదు, వైస్ చైర్మన్ జులకంటి వెంకట్ రెడ్డి తో పాటు 14 మంది నామినేట్ మెంబర్లు ను నియమిస్తూ ఇవ్వాల రాష్ట్ర వ్యవసాయశాఖ జీ.ఓ.ఆర్టీ నెం: 332 ను విడుదల చేసింది. ఈ సందర్భంగా కొత్తగా నియమించిన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లకు, మెంబర్లకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

ఆలేరు, మార్చి 12, (ప్రజాజ్యోతి): అనారోగ్యంతో మరణించిన తమ స్నేహితుని కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన స్నేహితులు. గత సంవత్సరం రెండు 2023లో ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన కొత్తోజు రజనీకాంత్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న అతని స్నేహితులు రజనీకాంత్ కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో డిగ్రీ చదివిన మిత్రులందరికీ రజనీకాంత్ కూతురు భవిష్యత్తు, ఉన్నత చదువుల కోసం తమ వంతుగా రూ.55 వేల రూపాయల ఆర్థిక సాయం రజనీకాంత్ కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. సుకన్య సమృద్ధి యోజన అకౌంటు లో జమ చేసి తమ స్నేహానికి ఉన్న విలువను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ముదిరాజు, బాలకృష్ణ గౌడు, కిషోర్, కమలాకర్ రెడ్డి లకు రజనీకాంత్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు ఆర్థిక సాయం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ వారు చేసిన సహాయాన్ని ఎప్పటికీ మరువలేమని, స్నేహానికి ఉన్న విలువను చూసి గ్రామస్తులు రజనీకాంత్ స్నేహితులను మెచ్చుకున్నారు.

# విల్లోడ్ హుడ్ క్రాప్ కేర్ కంపెనీ వారి రైతు అవగాహన సదస్సు





దేవరకొండ పిపిపల్లి మార్చి 12 (ప్రజా జ్యోతి) రైతులు వరి వంగడాలను ఎం చుకోవడం ఒక ఎత్తు అయితే వాటికి వచ్చే తెగుళ్ళని చీడపీడలను నివారించడం రైతులకు తీవ్రమైన సమస్యగా మారింది అయితే విల్లో హుడ్ క్రాప్ కేర్ కంపెనీ వారు పిప పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో రైతు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సదస్సులో ముఖ్యంగా వరి పంటలో వచ్చే ఎర్ర తెగుళ్ల నివారణ గురించి రైతులకు వివరించడం జరిగింది పగలు తీవ్రమైన ఎండలు ఉండడం వాతావరణ పరిస్థితులు అనుకోకుండా మారడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని డిఓ శ్రీకాంత్ వివరించారు గ్రామంలోని కోమల కృష్ణయ్య అనే రైతు వరి పంటలు ఎర్ర తెగుళ్ళ సమస్య తీవ్రంగా ఉందని ఎర్ర తెగుళ్ల నివారణకు గాను విల్లోడ్ హుడ్ క్రాప్ కేర్ కంపెనీ వారి వ్యర్క్స్ అనే మందును ప్రతి ఒక్క రైతు వరి పంటలో వచ్చే ఎర్ర తెగుళ్ళకు వాడవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ సత్యనారాయణ ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేష్ మరియు పలు గ్రామాల రైతులు ఆదర్శ రైతుల తదితరులు పాల్గొన్నారు.

# బి సి బాలికల గురుకులంలో అవినీతి అక్రమాలపై చర్యలు చేపట్టాలి-ఎస్ఎఫ్ఐ




మిర్యాలగూడ, మార్చి 12, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ బిసి బాలికల గురుకుల పాఠశాలలో జరిగే అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలంటూ మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఆర్ సి ఓ లు ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండానేల్యాబ్ అసిస్టెంట్,స్వీపర్ పోస్టులను భర్తీ చేశారని ఆరోపించారు. అడ్మిషన్ల సమయంలో విద్యార్థుల కుటుంబ సభ్యుల నుండి డబ్బులు వసూలు చేసి నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆరోపణలు వ్యక్తం చేశారు. వీటన్నిటిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జగన్, నుమాన్,అఖిల్, నగేష్, తరుణ్,సిపాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సదస్సుకు హైదరాబాద్ తరలి వెళ్లిన మహిళలు

మోతె మార్చి 12( ప్రజాజ్యోతి ):: మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాల మహిళ సంఘాల సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని స్వయం సహాయక సంఘాల సభ్యులతో మహిళా సదస్సుని నిర్వహిస్తుంది దీనికి సంబంధించి మోతె మండల మహిళలు స్థానిక ఎంపీడీవో ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక బస్సుల్లో ఈ కార్యక్రమానికి వెళ్ళారు.శ్రీ శక్తి అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి మండలం, మార్చి 12(ప్రజా జ్యోతి ): తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మంచి ప్రతిభను చాటారు.ప్రధానోపాధ్యాయురాలుగా కళ్యాణి ,కలెక్టర్ గా పూజ, డిఇఓగా కరుణాకర్, ఎమ్మెల్యేగా ఆకాష్ బాధ్యతలను నిర్వహించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మంజూష రాణి మాట్లాడుతూ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాణి, శ్రీనివాసులు, సుభాషిని, సుజాత, కళ్యాణి, జైనులవుద్దీన్ ,బాలస్వామి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# టూ టౌన్ పోలీస్ స్టేషన్లో పోగొట్టుకున్న మొబైల్‌లు బాధితులకు అప్పగింత

మిర్యాలగూడ, మార్చి 12, ( ప్రజా జ్యోతి ): ఇటీవల మిర్యాలగూడ పట్టణంలోని టూ టౌన్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్లు కోల్పోయిన4గురు బాధితులకు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సి ఇ ఐ ఆర్ ) పోర్టల్‌ను ఉపయోగించి పోగొట్టుకున్న మరియు దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను గుర్తించి,మంగళవారం వాటిని నిజమైన యజమానులకు మిర్యాలగూడ టూ టౌన్ సిఐ పి.నాగార్జున అందజేశారు. ఈ మొబైల్ ఫోన్‌లను ట్రేస్ చేసిన మిర్యాలగూడ టూ టౌన్ కానిస్టేబుల్ రామకృష్ణ ని సిఐ నాగార్జున అభినందించారు. ఆయన వెంట ఎస్సై కృష్ణయ్య తదితరులు ఉన్నారు.





## ఇఫ్కో ఆర్ జి బి మెంబర్గా కొత్త రఘుపతి

కోదాడ టౌన్ మార్చి 12 ( ప్రజా జ్యోతి): ఇఫ్కో కి ఆర్ జి బి మెంబర్ గా కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల సొసైటీ చైర్మన్ కొత్త రఘుపతి మంగళవారం హైదరాబాదులోని ఇఫ్కో ప్రధాన కార్యాలయంలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇఫ్కో ఎన్నికల అధికారి రాజగోపాల చారి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా 14 ఓటర్లకు కాను ఎనిమిది ఓట్లు రావడంతో కొత్త రఘుపతి ఇఫ్కోఆర్ జి బి మెంబర్ గా కొత్తా రఘుపతి ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాకు సహకరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి కి, ముత్తవరపు పాండురంగారావుకి ,వంగవీటి రామారావుకి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ నాయకులకు, కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లు దేగ బాబు, జొన్నలగడ్డ హనుమయ్య, నలజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, బుర్ర వెంకటేశ్వర్లరావు, రామిరెడ్డి, బజ్జూరి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోదాడ టౌన్ మార్చి 12 ( ప్రజా జ్యోతి): ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోదాడ పట్టణ ట్రాఫిక్



పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఆటో డ్రైవర్ కచ్చితంగా యూనిఫామ్ ధరించాల న్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలను పాటించకపోతే ప్రమాదాలు జరుగుతు న్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, హోంగార్డులు శేఖర్ రెడ్డి, ఆటో డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు

## విజయ సంకల్ప సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు




మోతె మార్చి 12( ప్రజాజ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నేడు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వస్తున్న సందర్భంగా మోతె మండల కేంద్రం నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీను నాయక్,ఉపాధ్యక్షులు కోడిశె వెంకన్న,ధర్మారెడ్డి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ ట్యాంక్ శంకుస్థాపన



మోతె మార్చి 12( ప్రజాజ్యోతి ): మంగళవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు మంచి నీళ్ల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి డి ఎంఎఫ్ఓ నిధుల నుండి సిరికొండ గ్రామంలోని ఎస్సీ కాలనీకి 5వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ప్రారంభించి భూమి పూజ చేశారు. అనంతరం ట్యాంక్ ఎస్సీ కాలనీలో నిర్మాణం కోసం ఎన్నార్ ఈజీఎస్ నిధుల నుండి 2,20,000 వేల రూపాయల నిధులు బోర్ కోసం విడుదల కావడంతో ఎస్సీ కాలనీలో వేసిన బోరును పరిశీలించారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సిరికొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నందిగామ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కొప్పరాజు సతీష్ బాబు, గునగంటి వెంకటనారాయణ, రామస్వామి వెంకటరెడ్డి, ఉప్పల వీరస్వామి, నందిగామ రామిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బోర్ర మధుసూదన్, మాజీ వార్డ్ మెంబర్ జలంధర్ రెడ్డి,గోవర్ధన్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోర్ర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం



పెన్ పహాడ్ మండలం మార్చి 12(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల ప్రకారం పెన్పహాడ్ మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో కుష్ఠువ్యాధి గ్రస్తుల గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎన్ఎంలు,పి రేణుక,ఎన్ మాధవి మాట్లాడుతూ, గ్రామంలో డోర్ టు డోర్ క్యాంపియన్ చేస్తూ శరీరంపై స్పర్శ లేని రాగిరంగు, గోధుమరంగు మచ్చలు,కాళ్ల చేతులు తిమ్మిర్లు మొద్దు భారీ ఉన్నచో కుష్టు వ్యాధిగా అనుమానించి ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు జెక్కి నాగమణి, కొండమీది రాణి,చిన్నపంగి నీలావతి,బాదె వనజ పాల్గొన్నారు.

## ఘనంగా సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ఠ ఉత్సవాలు



రాజాపేట, మార్చి 12 (ప్రజా జ్యోతి) : రాజాపేట మండలంలోని రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో మంగళవారం ఘనంగా సంకల్ప సిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయ పూర్ణ ప్రతిష్ట ముహూర్తపు ఉత్సవాలు సాంప్రదాయంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయంకాలం అంకురారోపనతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు సభ్యులు కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, మాదిరెడ్డి కళావతి నాగిరెడ్డి, కూర కళ్యాణి బద్రీనాథ్, వట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి శ్రీనివాసరావు పుణ్య దంపతులు తదితరులు పాల్గొన్నారు. 13వ, తేదీ బుధవారం సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచనం, రిత్విగ్వరణం, గురుపూజ, దీక్ష ధారణ, యజ్ఞ, నిర్విఘ్న సర్వదేవతా ప్రార్ధన, చతుర్వేద స్వస్తి తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు చెప్పారు.

## రఘునాథపురం పిఎస్‌లో స్వపరిపాలన దినోత్సవం

రాజపేట, మార్చి 12 (ప్రజా జ్యోతి) : రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామం లో ని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి వివరాలు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా మౌనిక, ఎమ్మెల్యేగా జే. ప్రణీత్, డీఈఓ గా భావన, కలెక్టర్ గా యశ్వంత్ కుమార్, ఎంపీడీవో గా వరుణ్ తేజ్, ఎంఈఓ గా వర్షిత్, సర్పంచ్ గా సాయి కృష్ణ , ఎస్ఎంసి చైర్మన్ గా హెచ్ఎం గా వాగ్దేవి డాక్టర్ గా శృతి, నవదీప్, భువనేష్, మరియు ఉపాధ్యాయులుగా కొందరు విద్యార్థులు పాత్రను పోషించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి ఉపాధ్యాయులు జి సునీత, వి.. పార్వతి కే కనకయ్య జి వెంకటాచారి, జె. స్వప్న, కావ్య, భాగ్యలక్ష్మి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ త్రికూటేశ్వరాలయ హుండీ లెక్కింపు

పెన్ పహాడ్ మండలం మార్చి 12(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ త్రి కుటేశ్వరాలయ జాతర ఉత్సవాలు సోమవారం ముగిసిశాయి.మంగళవారం ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీ ఆదాయం 13వేలు, కళ్యాణం కట్నాలు 14,000 దర్శనము మరియు అభిషేక టికెట్లు 21,300 మొత్తం 48,300 ఆదాయం వచ్చినట్లు దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ సంకరమద్ది రాఘవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తండ బిక్షం, కోశాధికారి సంకరమద్ది దామోదర్ రెడ్డి, సంకరమద్ది వెంకటరెడ్డి, నారాయణ పుల్లారెడ్డి, సంకరమద్ది నారాయణరెడ్డి, సంకరమద్ది మోహన్ రెడ్డి, నారాయణ పాపిరెడ్డి, నారాయణ కళింగ రెడ్డి, నారాయణ నర్సిరెడ్డి, రావిరాల జానకి రాములు, మీసాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు





# రఘునాథపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రారంభం

రాజాపేట, మార్చి 12 (ప్రజా జ్యోతి ) రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్ 9 లక్షల రూపాయల నిధులతో నిధులతో పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగ రేణుక , మాజీ సర్పంచ్ రామిన్ల నరేందర్, మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రవణ్ కుమార్, టిఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ పల్లె సంతోష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు, టిఆర్ఎస్ మండల నాయకులు కటకం వెంకటేష్, నల్ల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు బిజెపి కటకం నగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, భోగరాజు, కురుమ సంఘం అధ్యక్షుడు బీదన నరేందర్, తుంగ అక్షయ్ కుమార్ తదితరులున్నారు.



## పట్టణ ప్రాంత పేద ప్రజలకు

# ఉపాధి హామీ పనులు కల్పించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు**



హుజూర్ నగర్ మార్చి 12 (ప్రజా జ్యోతి): పట్టణ ప్రాంత పేద ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతంలో అనేకమంది పేద ప్రజలు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. గతంలో వామపక్షాలు అధికారంలో ఉన్న త్రిపుర, ప్రస్తుతం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రాలలో పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని అన్నారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అభివృద్ధి పేరుతో ప్రతి ఏటా నిధులు కోత విధించడం విచారకరమని వ్యవసాయం యాంత్రికరణ అవుతున్నందున చేతినిండా పని లేక వ్యవసాయకార్మికులు వలసలు పోయే దుస్థితి దాపురించిందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల జీవన విధానం పై సమగ్ర సర్వే నిర్వహించి వారిజీవిత భద్రత కొరకు, తగు చర్యలు చేపట్టాలని, వ్యవసాయ కార్మిక కుటుంబాల వారికి ఉచిత విద్య,ఉచిత వైద్యం అందించాలని,వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే12000 లు ఇస్తామని హామీ ఇచ్చారని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సోమ పంగు జానయ్య నారసాని వెంకటేశ్వర్లు, ఆరె రామకృష్ణారెడ్డి, బానోతు బాలు నాయక్, హర్యా నాయక్, వెంకన్న, శ్రీను, బిక్షం, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో తైబజారు ఈనెల 18 మరోసారి వేలంపాట

**కార్యదర్శి భాస్కర్ రెడ్డి**



రాజాపేట, మార్చి 12 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే తైబజారు సంత వేలంపాట సరైన ధర రాని కారణంగా రద్దు చేస్తూ ఈనెల 18వ, తేదీన మరోసారి వేలంపాట నిర్వహించనున్నట్లు రాజపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలు చెప్పారు.రాజపేట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దినకర్ ఆధ్వర్యంలో ఈనెల 6వ, తేదీన రాజపేట తైబజార్ వేలంపాట నోటిఫికేషన్ విడుదల చేసి విస్తృత ప్రచారం చేయగా, ఈనెల 11వ, తేదీన మహాత్మ గాంధీ కూడలి వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించి వేలంపాటను జరుపగా 48, 500 రూపాయల పాటతో సిరుపంగా కుమార్ అనే వ్యక్తి దక్కించుకున్నారని చెప్పారు. కాగా డిపిఓ ఆదేశాల మేరకు కనీసం 1,53,000 రూపాయలు వేలంపాట ఉండాలని నిబంధనలు ఉండగా వేలంపాటను రద్దు చేస్తున్నట్లు భాస్కర్ రెడ్డి చెప్పారు. మరోసారి నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఈనెల 18వ, తేదీన సోమవారం టెండర్లు వేయాలని అందుకోసం ఆహ్వాన0 పలకనున్నట్లు ఆయన చెప్పారు. 12 నెలల పాటు సమయం వుండే వేలంపాటలో దక్కించుకున్న వారు డబ్బులు వసూలు చేసుకోవచ్చని కాగా గత ఏడాది ఇదే నిబంధనతో ఉండగా 1,07, 000 రూపాయలకు వేలంపాట దక్కించుకున్న వ్యక్తి ముందుకు రాకపోవడంతో గ్రామపంచాయతీ ద్వారా సిబ్బంది సహకారంతో డబ్బులు వసూలు చేయగా ప్రతివారం 2000 రూపాయలు వసూలు అయినట్లు చెప్పారు. ఇతర రవాణా వాహనంలపై డబ్బులు వసూలు చేయొద్దని కొత్త నిబంధనం రావడంతో పాటు మండలంలో మరో రెండు గ్రామాల్లో కొత్తగా సంతలు ఏర్పాటు కావడంతో ఈ పరిస్థితి నెలకొంది. 1,53,000 రూపాయలకు బదులు 60 వేల రూపాయలకు కుదించినట్లయితే ఎవరైనా ముందుకు వస్తారని పలువురు స్పష్టం చేశారు.

## ఎండిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి : సిపిఎం



రాజాపేట, మార్చి12 (ప్రజా జ్యోతి): వర్షా బావ పరిస్థితి వలన పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్ట పోతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు అన్నారు. మంగళవారం రాజాపేట తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగ నరసింహులు మాట్లాడుతూ రైతులు పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేశారని తీరా పైరుకు నీరు లేక ఎండిపోవడం వలన తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రతి గ్రామంలో ఎండిన పంటలను అంచనా వేసి ఎకరానికి 30 వేల రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు గ్రామాలను సందర్శించి వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలి పంట నష్టపరిహారంపై ప్రభుత్వం ప్రకటన చేయాలి .వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని పేర్కొన్నారు.పశువులకు పశు గ్రాసం ఉచితంగా అందించాలని తహసిల్దారుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి పోశెట్టి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, బాబ్బురి శ్రీనివాస్, కటికల రాంచందర్ ,మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బక్కమంతుల గూడెంలో

# సిసి రోడ్డు పనుల ప్రారంభం



మఠంపల్లి మార్చి 12 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండలంలోని బక్క మంతుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని మర్రిచెట్టు వద్ద ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి విడుదలైన ఐదు లక్షల సిసి రోడ్డు పనులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సోమిరెడ్డి గోవిందరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గోలి చంద్రం, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గంగసాని ఎల్లారెడ్డి,రాజమోహన్ రెడ్డి, తిరుపతయ్య, నాగిరెడ్డి, లింగారెడ్డి, పిచ్చయ్య, సైదులు, జానమ్మ, గురవయ్య, అంజి,నాగిరెడ్డి, హుస్సేన్, తమర వెంకటరెడ్డి, పోశాల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధానలక్ష్యం

పెన్ పహాడ్ మండలం మార్చి 12(ప్రజా జ్యోతి): పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధానలక్ష్యం అని నాగులపహాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఒగ్గ దేవయ్య అన్నారు .



మంగళవారం డ్రైనేజీ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడుతూ పల్లెలు అన్నిరంగాలలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మాట తప్పకుండా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, కార్యదర్శి ఎగ్గడి దివ్య,మీసాల నాగయ్య, జగ్గారెడ్డి, రామిరెడ్డి, గోవర్ధన్, సుదర్శన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వరలక్ష్మి, సందీప్, శ్రావణ్, కొండల్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**అనారోగ్యంతో బాధపడుతున్న దీపక్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న సురేష్**




చిలుకూరు : మార్చి 12 (ప్రజాజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న దీపక్ చిలుకూరు గ్రామం చెందిన హెల్పింగ్ యాడ్స్, మెగా బ్లడ్ డొనేషన్ వారి సహకారంతో దాతలు అందజేసిన రూ.15,300 ఆర్థిక సహాయంను నిర్వాహకుడు కస్తూరి సురేష్ అందజేసినట్లుగా ఆయన మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందజేసిన దాతలు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## వ్యక్తి కనపడుట లేదు

మోతె మార్చి 12 ( ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని రాంపురం తండా గ్రామనికి చెందిన శ్రీను తండ్రి వాల్య గత 3 రోజుల క్రితం తప్పిపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.. అనంతరం మీడియాతో మతిస్థిమితం లేదు అని 5 అడుగుల ఎత్తు, వైట్ కలర్ చొక్కాతో తప్పిపోయాడని ఈ రంకంగా కనిపిస్తే ఈ నెంబర్లకి 6281999700,8919088839 సమాచారం ఇవ్వగలరని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు...



# ఎమ్మెల్యేలను కొనేందుకు గేట్లు తెరవడం కాదు ఎండుతున్న పంటలకు సాగర్,శ్రీశైలం కాళేశ్వరం గేట్లు ఎత్తండి

**సాగు నీరు లేక రైతుల కంట కన్నీళ్లు కారుతున్నాయి.**
**తక్షణమే కరువు సమీక్షలు పెట్టాలి.**




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 12 (ప్రజాజ్యోతి):ఎమ్మెల్యేలను కొనేందుకు గేట్లు తెరవడం కాదు ఎండుతున్న పంటలకు సాగర్,శ్రీశైలం కాళేశ్వరం గేట్లు ఎత్తండి అని సూర్యాపేట శాసన సభ్యులు,మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పందించి కౌంటర్ వేశారు.ఎమ్మెల్యేలను కొనాలనే సోయి తప్ప ప్రజల కష్టాలపై కాంగ్రెస్ కి పట్టింపు లేదన్నారు.వ్యాపారులను బెదిరించి ఢిల్లీకి ముడుపుల సోయి తప్ప సీఎం కి వేరే యావ లేదన్నారు.ఇక ఎన్ని అబద్దాలు చెప్పినా,ప్రజలు కాంగ్రెస్ ని నమ్మే పరిస్థితి లేదన్నారు.కరువు పాపం కాంగ్రెస్ దే అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలే కాంగ్రెస్ గేట్లు బద్దలుగొట్టేలా ఉన్నారని అన్నారు.మూడు నెలల్లో విఫలమైన ప్రభుత్వంగా తెలంగాణా లో ని కాంగ్రెస్ నిలబడిందని అన్నారు.కేసీఆర్ ఉంటే కరువొచ్చేది కాదన్నారు. డ్రామా లాడి ప్రభుత్వం నడపడం మానివేసి ఇప్పటికైనా దమ్ముంటే సాగు నీరు ఇవ్వండి,కరువు సమీక్షలు చేయండి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పాత వెలుగులు పోయి చీకట్లు వచ్చాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ పోయింది,సాగు తాగు నీరు లేదు,పంట పెట్టుబడి లేక తిరోగమన మార్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ రాజకీయ కక్ష సాధింపు తోనే తెలంగాణ కు కరువు వచ్చింది అన్నారు.కుంగిన మెడిగడ్డ పిల్లర్లకు నీళ్ళు ఎత్తిపోసుకోవడానికి సంబంధం లేదన్నారు.ఇవ్వాల్టికి కూడా కాళేశ్వరంలో 4 వేల క్యూసెక్కుల నీటి లభ్యత ఉందన్నారు.మీ కర్ణాటక మిత్రులతో మాట్లాడి కృష్ణా నుండి 10 టీఎంసీల నీటిని తెప్పించాలి అని డిమాండ్ చేశారు.సాగు నీరు లేక రైతుల కంట కన్నీళ్లు కారుతున్నాయనీ అన్నారు.రాష్ట్రంలో కరువుతో అల్లాడుతున్న రైతులను ఓదార్చే నాయకులే లేరనీ మండిపడ్డారు.తక్షణమే కరువు సమీక్షలు పెట్టాలని జగదీష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పలువురు నాయకులు**

చిలుకూరు : మార్చి 12 (ప్రజాజ్యోతి): మండలంలోని పోలేనిగూడెం గ్రామం కు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరిగి తన సొంత గూటికి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లుగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వాస్తురేఖ నాగేశ్వరరావు, చిట్టేటి వెంకటేశ్వర్లు, జయరాజు, పనస గోపి, మండవ నాగార్జున్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెమిదాల ఆనందరావు, మండవ గురునాథం, బిట్టు రామకృష్ణ, చందా వెంకటేశ్వర్లు, పుట్టపాక నరసయ్య, కమతం కొండలు తదితరులు పాల్గొన్నారు

## దాడి చేసిన వ్యక్తి అరెస్టు రిమాండ్

సంస్థాన్ నారాయణపురం, మార్చి 12, (ప్రజాజ్యోతి) : అకారణంగా తన తల్లిని దూషించాడనే ఆరోపణతో భార్యాభర్తల పై దాడి చేసి కొట్టిన వాంకుడోత్ రవిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై జగన్ తెలిపారు. సంస్థాన్ నారాయణపురం ఎస్సై జగన్ తెలిపిన వివరాల ప్రకారం పలగట్టు తండాకు చెందిన బానోతు ధర్మ వ్యవసాయ భూమిలో అదే తండాకు చెందిన వాంకుడోత్ రవి తల్లి గొర్రెలు మేపుతుండగా ఈనెల 8న ఘర్షణ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న వాంకుడదు రవి మా తల్లిని తిడతారా అంటూ ఆవేశంగా గొడ్డలితో వచ్చి బైక్ పై వెళుతున్న బానోతు ధర్మ అతని భార్యపై దాడి చేసి కొట్టాడు. బాధితులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మంగళవారం వాంకుడోత్ రవిని అరెస్టు చేసి చౌటుప్పల్ కోర్టు లో ఆఖరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.



## పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు



రాజపేట మార్చి 12(ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ మంగళవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ వెంటనే పాలకవర్గం ఏర్పాటు చేసి నిధులు కేటాయించి పద్మశాలీల ఆర్థిక అభివృద్ధికి చేయూత ఇవ్వవలసిందిగా ఈ సందర్భంగా వారు కోరారు ముఖ్యమంత్రి కి మరియు రాష్ట్ర మంత్రి మండలికి మరియు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వారిలో రఘునాథపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ వెంకటయ్య, ఉపాధ్యక్షులు బల్ల నరహరి, తెలంగాణ ప్రాంత పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ ,పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి గుర్రం సిద్దిరాములు ,బింగి రమేష్ ,నల్ల అశోక్ గంజి పాండురంగం ,గుర్రం చంద్రమౌళి, బింగి శివరాజు, బల్ల నాగభూషణం ,భోగ వెంకటేశం ,రేగొండ వెంకటేశం, ఆడపు సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## గూడెపు బాబూ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బాలెంల సైదులు



అడ్డగూడూరు మార్చి 12 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన గూడెపు బాబు (కిరణ్). ప్రమాదశాత్తు నిన్న జరిగిన కార్ యాక్సిడెంట్ లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం ప్రాణాలు కోల్పోవడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాలెంల సైదులు హుటాహుటిన వారి నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేవానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం తన వంతు సహాయంగా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ కురాకుల యాదగిరి,బాలెంల మల్లయ్య, అసార్ల బిరుమల్లు,కందుకూరి లచ్చయ్య , బండారి నవీన్, గుడేపు మల్లయ్య ,మేకల ప్రభాకర్, మేకల పవన్, ఉడుగు మల్లేష్, కందుకూరి నరేష్,గుడేపు నవీన్, లింగాల ప్రశాంత్ గౌడ్, దుర్గ ప్రసాద్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

చింతలపాలెం మార్చి 12 (ప్రజా జ్యోతి) : - నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ నాయకత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో మంత్రి ఉత్తమ్ సహకారంతో ఎన్ఆర్ఈజీసీ నిధులు 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల్లో ప్రగతి విప్లవం నడుస్తుందని, గ్రామాల్లో తగిన వసతులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ అంబటి రామకృష్ణ రెడ్డి, గుడిసె వెంకటరెడ్డి, శ్రీనివాస్, చింత్రియాల సురేందర్, కందుల వెంకటరెడ్డి, గుజ్జుల రామిరెడ్డి, కాకునూరి రామిరెడ్డి, నరేందర్ రెడ్డి, నరేష్, గంధం కొండ, చుట్టకుల కొండ, సతీష్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎప్పుడు ఇస్తారు?

**ఆశతో అర్హుల ఎదురు చూపు**



పెన్ పహాడ్ మండలం మార్చి 12(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 125 ఇండిపెండెంట్ హౌస్,రెండు పడక గదుల ఇండ్లు నిర్మించింది. ఈ ఇండ్ల కేటాయింపు కోసం గ్రామప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించింది . పరిశీలన కూడా చేపట్టింది. గ్రామములో ప్రత్యేకంగా సభలు నిర్వహించారు. ఆ తరువాత అర్హుల ఎంపిక కోసం లాటరీ పద్ధతిని ఎంపిక చేపట్టారు. పెన్ పహాడ్ మండల కేంద్రంలోని,రైతువేదికలో ప్రభుత్వ అధికారులు గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు 100 ఇండ్లకు లాటరీ ద్వారా అర్హులను ఎంపిక చేయడం జరిగినది. అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో ఇండ్ల పంపిణీని ఎవరూ పట్టించుకోలేదు. ఆరునెలలు గడిచిన నేటికి



ఇండ్ల కేటాయింపులు జరగడంలేదు లబ్ధిదారులు మాత్రం ఇండ్లు ఇచ్చేది ఎప్పుడో ఎవరో అని ఆందోళనలో ఉన్నారు.రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ పై నిర్లక్ష్యం చేయకుండా అర్హులను ఎంపిక చేసి నేటికి గృహాలు కేటాయించలేదని,ఇండ్లను నిర్మించి నిరుపయోగంగా ఉంచారని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పడక గదుల ఇండ్ల పంపిణీని ఇప్పటికైనా చర్యలు చేపడుతుందో లేదోనని పలువురు వాపోతున్నారు. ఇండ్లకు అర్హులైన వందమంది కుటుంబాలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా మాకు న్యాయం చేస్తుందని ఆశతో ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు గడిచిన అధికారులు, ప్రజాప్రతినిధులు,ఎవరు పట్టించుకోకపోవడంతో అసహనానికి గురవుతున్నారు. రెండు పడక గదుల ఇండ్లలోకి ఎప్పుడు వెళ్తామోనని ఆశతో, లాటరీలో ఎంపికైన లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఇకనైనా మా బాధలు అర్థం చేసుకొని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మార్చి 12 (ప్రజా జ్యోతి) ఈరోజు చండూరు మున్సిపాలిటీ పరిధిలోని మహమ్మద్ నజీర్ కూతురు ఎదుగుదల లేకపోవడంతో ఇబ్బంది పడుతున్న పాపను హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చూపించగా వైద్య ఖర్చులు ఎక్కువ ఐతున్నాయని స్థానిక కాంగ్రెస్ నాయకుల దృష్టి కి తీసుకరగా ఇట్టివిషయాన్ని మన



ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి తెలియజేయగా వెంటనే స్పందించి రెండు లక్షల పదివేల రూపాయల ఎల్ఓసిని పంపించడం జరిగింది ఇట్టి %శ్రీశీఎ% ని స్థానిక నాయకులు తనది మహమ్మద్ నజీర్. కు అందించారు ఈ కార్యక్రమంలో చండూరు కాంగ్రెస్ పార్టీ టౌన్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేష్ యాదవ్,కోడి శ్రీనివాసులు,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,కలిమికొండ జనార్దన్ , కో ఆప్షన్ ముజ్జు ,బీమానపల్లి శేఖర్ కారింగురామ్మూర్తి, కల్లెట్ల మరయ్య,బుతరాజు వేణు ,ఐతరాజు మల్లేష్,కరింగు రవి ఇరిగి వెంకటేశం,కిరణ్,బొమ్మగోని కిరణ్,కరుణాకర్ రెడ్డి




# ప్రజలకు భరోసా కల్పిస్తూ పట్టణంలో పారా మిలటరీ దళాలతో పోలీసుల కవాతు

మిర్యాలగూడ, మార్చి 12, ( ప్రజా జ్యోతి ): రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మిర్యాలగూడ పట్టణంలోని ప్రజలకు భరోసా కల్పించేందుకు మంగళవారం మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు నెలకొన్న బంగారిగడ్డ, సీతారాంపురం, ఎన్ఎస్పి క్యాంప్,ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాలలో ఇండో టిబెటన్ బోర్డర్ పారా మిలిటరీ ఫోర్స్ దళాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ టూ టౌన్ రూరల్ ఇన్స్పెక్టర్లు సుధాకర్, నాగార్జున, వీరబాబు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన యోధుడు విక్రమ్

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్దన్**




సంస్థాన్ నారాయణపురం, మార్చి 12, (ప్రజాజ్యోతి) : పీడిత ప్రజల విముక్తి కోసం పోరు సాగించిన గొప్ప యోధుడు మందడి సత్తిరెడ్డి అలియాస్ విక్రమ్ అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో మందడి సత్తిరెడ్డి అలియాస్ విక్రమ్ 31 వ వర్ధంతి సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జనార్ధన్ మాట్లాడుతూ నాడు ఎన్నో నిర్బంధాలకు దాడులకు ఎదురొడ్డి పేద ప్రజల విముక్తి కోసం మందడి సత్తిరెడ్డి పోరాడారని గుర్తు చేశారు. ఖమ్మం , వరంగల్ ,నల్లగొండ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి గిరిజనుల పోడు భూముల కోసం కామ్రేడ్ విక్రం ఎన్నో పోరాటాలు చేశాడన్నారు. నేడు దేశంలో అనేక సమస్యలు ఉన్న వాటిని పట్టించుకోని ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కుర్ర మంగ్లా , దోటి బిక్షం, గూదే రవీందర్, మానుపాటి యాదయ్య, గండికోట సత్తయ్య, గూదే సత్తెమ్మ, గండికోట లక్ష్మి, కొర్ర బుజ్జి, దాసరి పెద్దలు, దాసరి అంతమ్మ, దుబ్బాక పెంటయ్య, పగిళ్ల నరసింహ, కుమ్మరి బుచ్చయ్య, నవీన్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేయాలి

**తురక విరస్వామి డిమాండ్...**

మోతె మార్చి 12( ప్రజాజ్యోతి ): మోతె మండల కేంద్రంలోని నిత్యం పలు గ్రామాల విద్యార్థులు విద్యావేత్తలు,పోటీ పరీక్షలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని .మండల పరిసర ప్రాంత విద్యార్థులకు ప్రిపేర్ అయ్యేవారికి మరియు రోజువారీ దినపత్రిక చదివేవారికి మోతె గ్రామంలో ఎటువంటి సౌకర్యంలేదు, దీనిని దృష్టిలో ఉంచుకొని మోతె మండల విద్యారంగ అభివృద్ధి దృష్ట్యా మండల కేంద్రమైన మోతేలో గ్రంధాలయన్నీ ఏర్పాటు చేయాలని తురక వీరస్వామి అన్నారు. ఈ విషయంపై ఎవరు పట్టించుకోపోవడంతో దీనికి నిరసనగా భారతరత్న బాబాసాహెబ్ అంబెద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు..ఈ కార్యక్రమంలో పిడమర్తి సాయికుమార్ దోసపాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు..

